సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 18 ఫిబ్రవరి 2025 | పేజీలు 10

## శ్రీవారిని దర్శించుకున్న హెూంమంత్రి వంగలపూడి అనిత

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని ఏపీ హెూమ్ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయం అధికారులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల హెూంమంత్రి సునీత మీడియాతో మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం. ఎన్డీయే హయాంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని కోరుకున్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేలా టీటీడీ చర్యలు తీసుకుంటూ వస్తుందని అనిత తెలిపారు.



## పీజీఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

### కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ మోహన్‌కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేస్తామని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



## పల్లెలకు అభివృద్ధి పండుగ తీసుకొచ్చాం

ఎమ్మెల్యే గురుజాల

వివరాలు 5లో



## తిరుపతి వేదికగా అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్ ఎక్స్‌పో-2025



- ఎక్స్‌పోలో పాల్గొన్న ముఖ్యమంత్రులు
- ప్రభుత్వం అన్ని రాష్ట్ర రాజధానులలో వేంకటేశ్వర దేవాలయాలను ఏర్పాటు చేస్తుంది
- ఐటిసిఎక్స్‌ను దేవాలయాల మహా కుంభం అని పిలుస్తారు... చంద్రబాబు నాయుడు
- తిరుమల వేంకటేశ్వర స్వామి అవినీతిపరులను క్షమించరని హెచ్చరించారు
- ఆలయ భద్రత స్వయంప్రతిపత్తి పట్ల నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ ఎక్స్‌పో(ఐటిసిఎక్స్)2025 యొక్క రెండవ ఎడిషన్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ స్వయం నిరంతర, సాంకేతిక-ఆధారిత ఆలయ పర్యావరణవ్యవస్థ గురించి వివరించారు. విశ్వాసం మిళితం ఆధునిక పాలన. ఆలయ పర్యావరణ వ్యవస్థలలో ఆలయ వారసత్వం, సాంకేతిక సమైక్యత , ఆర్థిక అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావాంట్, కేంద్ర అధికారిక మంత్రి శ్రీపాద్ యెస్సోనాయక్, టీటీడీ చైర్మన్ బి,ఆర్, నాయుడు ఐటిసిఎక్స్ వ్యవస్థాపకుడు గిరెష్ వాసుదేవ్ కులకుర్ని పాల్గొన్నారు. ఐటిసిఎక్స్ దేవాలయాల మహాకుంభం అని పిలిచిన సిఎం చంద్రబాబు నాయుడు ఆలయ పరిపాలన, ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంరక్షణపై చర్చలను రూపొందించడంలో ఆలయ సమావేశాలప్రభావాన్ని నొక్కిచెప్పారు. ఐటిసిఎక్స్ ఇంతకుముందు వారణాసిలో తన మొదటి కాన్క్లేవ్‌ను నిర్వహించిందని, తిరుపతి తన తాజా ఎడిషన్ కోసం సహజ వేదికగా మారిందని ఆయన ఎత్తి చూపారు. బహుళ దేశాలలో 1,581 దేవాలయాల నుండి పాల్గొనడంతో, 685వర్చువల్ హాజరైనవారు, 111 స్పీకర్లు, 15 వర్క్‌షాప్‌లు 60 స్టాల్స్, ఈ కార్యక్రమం ప్రపంచ ఆలయ సహకారంలో ఒక మైలురాయి అని ఆయన తెలిపారు.

**టెంపుల్ ఎకానమీ గ్లోబల్ హెరిటేజ్ బలోపేతం...** దేవాలయాల అభివృద్ధి చెందుతున్న పాత్రను ఆర్థిక సాంస్కృతిక కేంద్రాలుగా ముఖ్యమంత్రి హైలైట్ చేశారు, భారతదేశంలో ఆలయ సంబంధిత కార్యకలాపాలను రూ.6లక్షల కోట్లు అంచనా వేశారు. 1983-84లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమురి తారకా రామ రావు అన్నదాన పథకాన్ని

మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 238 అర్జీలు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చు అర్జీలను నాణ్యతతో పరిష్కారం

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవేంద్ర రెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవేంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించారు. పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్ధవంతంగా పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో పాటు జిఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, డిఆర్డిఎ పిడి శోభన్ బాబు తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.



**శాఖల వారీగా అర్జీల వివరాలు..**

రెవెన్యూ-161, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ-5, విద్యుత్ శాఖ-4, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-10, దేవాదాయ శాఖ-1, సర్వే ల్యాండ్ రికార్డ్స్-9, టీటీడీ-3, పంచాయతీ రాజ్-10, బీసీ కార్పొరేషన్-8, పోలీస్‌శాఖ-9

మిగతా 2లో

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్టు

**నగరి, మేజర్‌న్యూస్:** ఉదయం ఎస్పీ ఆదేశాల మేరకు మరియు నగరి డీఎస్పీ సలహాలతో నాగరాజు కుప్పం రోడ్ లో గంజాయి తరలిస్తున్న తమిళనాడుకు చెందిన ముగ్గురు వ్యక్తులని మండల డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయులు, నగరి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర వాళ్ళ సిబ్బందితో పట్టుకొని వారి వద్ద నుంచి 1150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. దానిపై డిప్యూటీ తాసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి వారిని కోర్టులో హాజరు పరిచారు. వీరి ముగ్గురికి 15 రోజుల కస్టడీ విధించడం జరిగింది.





## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం చిత్తూరు నగరంలోని స్థానిక ఏఆర్ పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీని చిత్తూరు డీఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను

మిగతా 2లో

# తిరుపతి వేదికగా అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్ ఎక్స్‌పో-2025

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 238 అర్జీలు

(మొదటిపేజీ తరువాయి)

రోడ్స్ అండ్ బిల్డింగ్-3, -1, పౌరసరఫరాల శాఖ-2, వికలాంగుల శాఖ-1, గృహనిర్మాణ శాఖ-1, విద్యా శాఖ-2, -1, ఆర్టీసీ-1, రూరల్ డెవలప్మెంట్ -3, నీటిపారుదల శాఖ-1, ఎక్సైజ్ శాఖ-1, నేషనల్ హైవే -1 వెరసి మొత్తం 238 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను ఆదేశించారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

(మొదటిపేజీ తరువాయి)

విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్యతీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి చేరుకున్న మహారాష్ట్ర సీఎం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్. వీరికి తిరుపతి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పుష్పగుచ్చం స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరినారు.

## ఉపాధి హామీ పథకాన్ని ప్రైవేట్ పరం చేయవద్దు




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణి ఉపాధి హామీ చట్టం 2005 ప్రకారం ఉపాధి హామీ పనులలో 50 శాతం కూలీలు కచ్చితంగా పని కల్పించాలి అని సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఉపాధి హామీ అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు యంత్రాలతో పనులు చేయించడం, ప్రైవేటు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం సరికాదని డిమాండ్ చేశారు. గ్రామ సభ ఆమోదించిన పనులను మాత్రమే చేయాలి, ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం నేరం. అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని, ఉపాధి హామీ పనులను గ్రామ సభలు తీర్మానాలత స్థానిక సంస్థలు ప్రజా ప్రతినిధులతో నిమిత్తం లేకుండా కాంట్రాక్టర్లకు అప్పగించడానికి ప్రయత్నిస్తున్నది. ఈ వ్యతిరేక కార్యక్రమాలపై హైకోర్టును ఆశ్రమంచగా ఉపాధి హామీ చట్టం ఉల్లంఘన క్రిందికి వస్తుందని, చట్ట విరుద్ధమని అలా ప్రైవేటు కాంట్రాక్టర్లకు కేటాయించిన పనులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టం అమలులో ప్రధాన భూమిక వహిస్తున్న ద్వామా పిడి. సీఈవో. ఎంపీడీవో, సిటి, ఏపీ సదబంధింత జిల్లా అధికారులు జరుగుతున్న అవక తవకలకు పూర్తి బాధ్యత వహించాలి వస్తుందని, ఉల్లంఘించిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని ఉపాధి హామీ చట్టం చట్టాన్ని ప గడ్బందీగా అమలు చేయాలని కోరారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తనిఖీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ బాలికల మహోన్నత పాఠశాలను డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతల యుగంధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నాడు నేడు పథకంలో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి 25 తలుపులు ఏర్పాటు చేయాలి. బేస్మెంట్ లెవల్‌లోనే ఆగిపోయిన అడిషనల్ బిల్డింగ్‌ను పరిశీలించి. బిల్డింగ్ నిర్మాణం జరగాలి.పాఠశాల కాంపౌండ్ వాల్ ను పరిశీలించి, కొత్త కాంపౌండ్ వాల్ నిర్మించాలి. డొక్కా సీతమ్మ మిడ్డే మిల్ వర్కర్స్‌తో మాట్లాడి. రెండు నెలలు జీతం రావాలి రెండు నెలలు బిల్స్ రావాలి.ఆగిపోయిన ప్రతి పనిని, వాటి వివరాలను. చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టి తీసుకెళ్లి పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటామని తెలియజేసిన.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల అధ్యక్షులు విజయ్, మండల ఉపాధ్యక్షురాలు సెల్వి కడియాల, టౌన్ అధ్యక్షులు రాజేష్, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్, కార్యదర్శి మండల సంయుక్త కార్యదర్శి అజిత్ పాల్గొన్నారు.






(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించినట్లు గుర్తుచేసుకున్నాడు, అప్పటి నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రూ.2,000 కోట్ల కార్పస్‌కు పెరిగింది. అదేవిధంగా, 2003లో 40 440 కోట్ల కార్పస్‌తో ఆయన ప్రారంభించిన ప్రాణదానం పథకం ప్రాణాలను రక్షించే ప్రయత్నాలకు నిధులు సమకూర్చడం కొనసాగిస్తోంది.

**ప్రతి రాష్ట్ర రాజధానిలో బాలాజీ దేవాలయాలు...** భక్తులను ఏకం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి తన ప్రభుత్వం ప్రతి రాష్ట్ర రాజధాని ప్రధాన అంతర్జాతీయ నగరాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ఆలయ ఉనికిని విస్తరించడానికి తిరుమల తిరుపతి దేవాస్థానాలు (టిటిడి), ఐటిసిఎక్స్ సహకరిస్తాయని ఆయన అన్నారు,

**ఆలయ నిర్వహణ కోసం టెక్నాలజీని ఉపయోగించడం**

టెక్నాలజీ స్వీకరణలో భారతదేశం యొక్క మొదటి-మూవర్ ప్రయోజనాన్ని గుర్తించిన సిఎం చంద్రబాబు నాయుడు ఆలయ పరిపాలనను మెరుగుపరచడానికి, డిజిటల్ సాధనాలు ఫిన్‌టెక్ పరిష్కారాలను ఏకీకృతం చేయాలని సూచించారు. సాంకేతిక పురోగతిలో భారతదేశం ముందంజలో ఉండగా, విశ్వాసం పూడ్చలేనిదిగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. "ఐటిసిఎక్స్ 2025 ఇంటగ్రేషన్, సుస్థిరత, భద్రత ఆర్థిక పారదర్శకతపై దృష్టి పెడుతుందని పేర్కొంది. సమర్థవంతమైన ఫండ్ నిర్వహణ, శక్తితో కూడిన నిఘా, క్రౌడ్ కంట్రోల్ కోసం ఆధారిత టోకెన్లు అతుకులు ఆలయ కార్యకలాపాలను నిర్ధారించడానికి డిజిటల్ పాలన కోసం ఆయన పిలుపునిచ్చారు.

**ఆలయ భద్రత స్వయంప్రతిపత్తికి నిబద్ధత...** సిఎం చంద్రబాబు నాయుడు ఆలయ భద్రతను పెంచడానికి స్వయం నిరంతర ఆలయ నిర్వహణను నిర్ధారించడానికి కీలక సంస్కరణలను ప్రకటించారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా, బ్రాహ్మణ ,నాయి బ్రాహ్మణ వర్గాల సభ్యులను చేర్చడానికి టెంపుల్ ట్రస్ట్ బోర్డులు విస్తరించబడతాయి. ఆలయ భద్రతను పర్యవేక్షించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయబడుతుంది. అయితే అటవీ, ఎండోమెంట్, పర్యాటక విభాగాల మంత్రులతో కూడిన ఆలయ పర్యాటక కమిటీ మత పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేయబడుతుంది. అదనంగా, పాలనను మెరుగుపరచడానికి ధర్మిక పరిషత్ ఎండోమెంట్స్ చట్టం ప్రకారం బలోపేతం అవుతుంది. ఆలయ సంరక్షణకు ప్రభుత్వ నిబద్ధతను ప్రదర్శిస్తూ, కామన్ గుడ్ ఫండ్ నుండి 4134 కోట్లు గత ఏడు నెలల్లో ఆలయ పునర్నిర్మాణాలకు కేటాయించారు.

**ఆంధ్రప్రదేశ్ ఆలయ వారసత్వాన్ని సంరక్షించడం...** 27,000 దేవాలయాలు 21 కోట్ల వార్షిక యాత్రికులతో, ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా ఉందని సీఎం ఆర్చాకా (ప్రీస్ట్) పారితోషికాన్ని పెంచే, నిరుద్యోగ వేద పండితుల కోసం స్టైఫండ్‌ను ? 3,000 కు పెంచింది ఆలయం మరియు వేద వ్యవహారాల్లో ఎక్కువ స్వయంప్రతిపత్తిని నిర్ధారిస్తుంది. మేము అమరవతిని దేవేంద్ర రాజధాని నుండి ప్రేరణ పొందిన దేవదూతల నివాసంగా నిర్మిస్తున్నాం. భక్తులను వారి బాలాజీ దర్శనం తరువాత సందర్శించమని మేము కోరుతున్నామన్నారు.

**యునైటెడ్ ఫ్యూచర్.. దేవాలయాలను జాతీయ వృద్ధితో అనుసంధానించడం...** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికాసిత్ భారత్ 2047 ఎజెండాతో కలిసి చంద్రబాబు నాయుడు భారతదేశం యొక్క అపారమైన ప్రపంచ సామర్థ్యాన్ని హైలైట్ చేశారు. 2029 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని 2047 నాటికి మొదటి రెండు వాటిలో ఒకటిగా ఉంటుందని ఆయన అంచనా వేశారు2047 నాటికి, భారతీయులు అత్యంత ప్రభావవంతమైన ప్రపంచ సమాజంగా ఉద్భవిస్తారని, వృద్ధాప్య అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలపై వ్యూహాత్మక అంచుని పొందడానికి దేశం యొక్క జనాభా డివిడెండ్‌ను ప్రభావితం చేస్తారని ఆయన నొక్కి చెప్పారు. హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులను సమిష్టి సాంస్కృతిక ఆర్థిక ఉద్యమంలో ఏకం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అందరికీ సంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి దాని ఆలయ వారసత్వం, ఆధ్యాత్మికత సాంకేతిక బలాన్ని ఉపయోగించుకోవాలని ఆయన దేశాన్ని కోరారు. "బలమైన స్వావలంబన భారతదేశాన్ని రూపొందించడానికి మన గొప్ప సంప్రదాయాలను ఆధునిక ఆవిష్కరణలను స్వీకరిద్దాం" అని ఆయన ప్రకటించారు. "ఓంనమో వెంకటేశాయ" యొక్క అద్భుతమైన శ్లోకాలతో ముగుస్తుంది! గోవింద గోవింద! అని తన ప్రసంగాన్ని ముగించారు.

**గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్...** మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంద్కన్నారు. గోవులను పూజించాలని, గోవులను రక్షించాలని సూచించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ మన హిందూ ధర్మం సంస్కృతి కాపాడడంలో ప్రముఖ పాత్ర వహించారు అని అన్నారు. మన దేశంలో అనేక సంస్కృతి లు ఉన్నాయని, దేవాలయాల ద్వారా మనమంతా ఒక్కటిని, హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడడంలో మన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముందంజలో ఉన్నారని తెలిపారు. మనం హిందువులు అంతా ఒక్కటిగా ఉంటేనే మనం భద్రంగా ఉంటామని పేర్కొన్నారు.




**సంస్కృతి,భాష,వేషం వేరైనా మనందరం ఒక్కటే...** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ బృందానికి అభినందనలు తెలుపుతూ తిరుమల శ్రీవారు కొలువై ఉన్న ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయం అని, తిరుమల శ్రీవారి భాగ్యం కలిగిందని పేర్కొన్నారు. సనాతన దేవాలయాలను గతంలో పలువురు ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేశారని అన్నారు. దక్షిణ భారత దేశంలో పలు పురాతన అద్భుత దేవాలయాలు ఉన్నాయని అప్పటి శిల్ప కళ, ఆధ్యాత్మికత ఎంతో గొప్పదని పేర్కొన్నారు. మన దేశంలో గొప్ప సంస్కృతి సంప్రదాయాలు, చరిత్ర కలిగిన దేవాలయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రయాగ్ రాజ్ వంటి పవిత్ర పుణ్య నదులు ఉన్నాయని తెలిపారు. సనాతన భక్తి భావం పెంపొందించడంలో ఈ టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ ఎక్స్పో చాల మంచి కార్యక్రమం అని రాబోవు కాలంలో హిందువుల సమైక్యత, సంస్కృతి కాపాడడంలో గొప్ప మార్పు తెస్తుందని దృఢ నమ్మకం ఉందని తెలిపారు. దేశంలోనే చంద్రబాబు నాయుడు ఆదర్శ ప్రాయమైన ముఖ్యమంత్రి. దేశంలో సామాన్యులు సనాతన ధర్మానికి చెందిన వారని చెప్పుకోవటానికి గర్వ పడే పరిస్థితిని మోడీ తెచ్చారు. వేల సంవత్సరాలుగా సంప్రదాయలకు , జీవన విధానానికి ఆలయాలు ప్రతిరూపాలు. ఆలయాలన్నిటినీ ఒక సముదాయం లోకి తేవటం భవిష్యత్తులో అద్భుతాలకు కారణం అవుతుంది.





## ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు ఆరోగ్యం

**వాకాడు మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆరోగ్యానికి మంచిదని వాకాడు ఎంపీడీఓ అన్నపూర్ణా రావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలు వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ అధికారిని ఏవో దీప ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ కెమికల్స్ లేని పంటల ద్వారా ఆరోగ్యానికి మంచిదని, ప్రతి ఒక్కరూ ఈ వ్యవసాయ పంటలను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ వ్యవసాయ శాఖ అధికారిని దీప, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, ఏపీఎం మాధవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వేణు, నాగలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.



## రైతులు విశిష్ట గుర్తింపు నమోదు చేసుకోవాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులందరూ విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం ఆయా రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులు ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఏఓ దీప తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాబోవు రోజుల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ప్రభుత్వ సబ్సిడీలు, వీటన్నింటికీ ఈ నెంబర్ తప్పనిసరి అని ప్రతి రైతు ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబరు, పట్టాదార్ పాస్బుక్ నకల్లో, తీసుకుని వచ్చి ఆయా సచివాలయంలోని వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని ఏవో దీప సూచించారు. ఈ అవకాశాన్ని ఈనెల 25 వ తేది లోపల రైతులందరూ పూర్తి చేసుకోవాలని సూచించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీవాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన మెంటా సత్యనారాయణ కుమార్తె వివాహంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్.నెలవల విజయశ్రీ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనంబేటి విజయ భాస్కర్ రెడ్డి, మాజీమున్సిపల్ కౌన్సిలర్ శేషం ముని గోపి, తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి గాధం శెట్టి నాగరాజు, ఆర్గనైసింగ్ కార్యదర్శులు కంకిపాటి కిరణ్ కుమార్, గాధంశెట్టి సాగర్, మెంటా వెంకటేశ్వర్లు, గాధంశెట్టి హేమంత్, నీలిశెట్టి చంద్ర శేఖర్‌లు నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## వైకాపా నేతను పరామర్శించిన నేదురుమల్లి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని వైకాపా సీనియర్ నాయకుడు, స్నేహశీలి గూడూరు సుధాకర్ రెడ్డి ఇటీవల తీవ్ర అస్వస్థకు గురై శస్త్ర చికిత్స చేయించుకున్న సంగతి తెలిసి సోమవారం వెంకటగిరి నియోజ వర్గ ఇన్చార్జి నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి వాకాడులోని సుధాకర్ రెడ్డి స్వగృహంలో ఉండడంతో రామ్‌కుమార్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని నింపారు. పరిపూర్ణమైన ఆరోగ్యంగా వుండే అంతవరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. నేను నీకు అండగా ఉన్నానని ధైర్యాన్ని భరోసాన్ని కల్పించారు. ఆయన వెంట వైకాపా సీనియర్ నాయకులు తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి కొడవలూరు దామోదర్ రెడ్డి, సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, వాకాటి జనార్ధన్ రెడ్డి, వాకాడు సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నెల్లూరు పెంచల రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుధాకర్ నాయుడు, నాగూర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.



## ప్రజల ప్రయాణాలను గుర్తించిన ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవళంపేట గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రయాణాలను గంగాధర నెల్లూరు నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ గుర్తించారు. దేవళం పేట గ్రామ ప్రజలు ప్రయాణాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను దేవళం పేట తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు భాష్యం సతీష్ నాయుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దేవళంపేట మీదుగా బెంగుళూరు బస్ సర్వీసును నడపడం, మొరవా గ్రామం నందు నైట్ హోల్ట్ బస్సును పునరుద్ధరించడం, తగ్గించిన బస్ సర్వీస్ లను పునరుద్దించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే థామస్ చిత్తూరు ఆర్ ఎం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సతీష్ నాయుడు ఆర్ ఎం ను కలవడంతో ఆర్ ఎం జగదీష్ సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు



## అర్హులైన అందరికీ రుణాలు అందించండి :డిప్యూటీ కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య బ్యాంకర్లను ఆదేశించారు. వివిధ కార్పొరేషన్లకు సంబంధించిన రుణాల పంపిణీపై సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ కార్పొరేషన్, బ్రాహ్మిన్, ఈ.బీ.సీ, కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, కాపు కార్పొరేషన్ల రుణాల మంజూరు పై చర్చించడం జరిగింది. ఈ రుణాల మంజూరుకు 2021 తర్వాత కులధృవీకరణ పత్రం తీసుకొని ఉండాలని, రేషన్‌కార్డ్ పట్టణ పరిధిలోనే ఉండవలెనని తెలిపారు. బ్యాంకు, బ్రాంచి వారిగా బీసీ కార్పొరేషన్ నందు సబ్ క్యాస్ట్ బిసి- ఏ, బి, డి ఈ, బ్రాహ్మణ, రెడ్డి కార్పొరేషన్, క్షత్రియ కార్పొరేషన్, వైశ్య కార్పొరేషన్, ఈ.బి.సి కార్పొరేషన్ మరియు కాపు కార్పొరేషన్ వారిగా టార్గెట్స్ ని విభజించి, బ్యాంకు, బ్రాంచ్ వారిగా ఇచ్చామన్నారు. యూనిట్లు ముందుగానే ఉన్నవారికి మరియు కొత్త యూనిట్లు (యూనిట్ ఏర్పాటుకు వీలున్న వారికి) కూడా మంజూరు చేయవచ్చునని తెలిపారు. కాపు కార్పొరేషన్ వారికి 50% సబ్సిడీ, మిగిలిన బిసి ఇతర కార్పొరేషన్ వారికి స్లాబ్ -1 : 0-15 లక్షలు 50% సబ్సిడీ, స్లాబ్ -2 : 1.25 లక్షలు/ 50% సబ్సిడీ, స్లాబ్ -3 : 2.00 లక్షలు/ 50% సబ్సిడీ, కాపు కార్పొరేషన్ స్లాబ్ -1 : 1 లక్షలు 50% సబ్సిడీ, స్లాబ్ -2 : 1.50 లక్షలు/ 50% సబ్సిడీ, స్లాబ్ -3 : 2.50 లక్షలు 50% సబ్సిడీ, జనరిక్ మెడికల్ షాప్‌కు 4 లక్షలు, 10 లక్షల సబ్సిడీ అని తెలిపారు. ఇందులో ఏది తక్కువ ఉంటే వారికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యల్.డి.యం. విశ్వనాథ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఆఫీసర్ బాబు రెడ్డి, మెప్మా సూపరింటెండెంట్ సుధాకర్, సి.యం.యంలు యస్.కృష్ణ వేణి, యస్.సోమకుమార్, బ్యాంకర్లు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** గ్రామాల అభి వృద్ధి టీడీపీతోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పల్లెలకు వెలుగులా రోడ్లు తయార్ అవుతున్నాయని రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వము ఆలోచనలతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ, మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో ఓజిలి మండలం గ్రామాల అభివృద్ధికి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లం ప్రభాకర్ నాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. పల్లెల్లో సిమెంటు రోడ్లను వేయిస్తున్న ఘనత ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో సిమెంటురోడ్లు, నిర్మించారన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లెకు అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లును నిర్మిస్తున్న ఘనత ఒక కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం, కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.





## విలేకరిపై దాడిని ఖండించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా విలేకరులకు రక్షణ కల్పించాలని కోరుతూ కుప్పం ప్రెస్‌క్లబ్ తరుపున మండల తహసిల్దారు చిట్టి బాబుకు వినతి పత్రాన్ని అందించారు. ప్రెస్‌క్లబ్ సభ్యులు మాట్లాడుతూ జర్నలిజాన్ని నమ్ముకుని, సమాజ సేవకులుగా పని చేస్తున్న విలేకరులకు సమాజంలో రక్షణ కరువైందని, విలేకరుల రక్షణకు ప్రభుత్వం నూతన చట్టాలను తీసుకువస్తున్నా రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట విలేకరులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈ దాడుల నుండి విలేకరులను ప్రభుత్వమే రక్షించాలని కోరారు. ముఖ్యంగా మన్యం జిల్లా పార్వతీపురం మండల ప్రజాశక్తి విలేకరిపై మండల టిడిపి అధ్యక్షులు దాడి చేయడం దారుణమన్నారు. ఈ దాడిని కుప్పం ప్రెస్‌క్లబ్ తీవ్రంగా ఖండిస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా విలేకరులపై జరుగుతున్న దాడుల నుండి ప్రభుత్వమే విలేకరులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి శాంతిపురం మండల విలేకరి సుధీర్, గుడుపల్లి మండల విలేఖరి సుబ్బు, కుప్పం రూరల్ విలేకరి కిరణ్ కుమార్, పీపుల్ పవర్ ఎడిటర్ రవికుమార్, మనం విలేఖరి నాగరాజు, ఆంధ్రనాడు విలేఖరి లక్ష్మీపతి, ఏ వన్ టీవీ విలేఖరి హరినాథ్ గౌడ్, వన్ టీవీ విలేఖరి శివ, సూర్య విలేకరి శివ రాయల్, విశాలాంధ్ర విలేఖరి ఉదయ్, నేషనల్ రిపోర్టర్ విలేఖరి సంతోష్, ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీనాథ్, ప్రైమ్ నైన్ టీవీ విలేఖరి రామచంద్ర, ఎన్ 3 టీవీ విలేఖరి తరుణ్ పాల్గొన్నారు.

## చెరువులు ఆక్రమణలు చేస్తే కేసుల నమోదు చేస్తాం

**కాలువలు వంకలు, వాగులు పై నిర్మాణాలు చేపట్టరాదు**

**ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌తో పాటు రెవెన్యూ అధికారులు కూడా స్పందించాలి**

**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర ప్రసాద్**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** భవిష్యత్ తరాల వారికి నీటి వనరులు అందించాలంటే చెరువులు వంకలు, వాగులు, ఆక్రమణలకు గురికాకుండా చూడాలని, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. తిరుపతి డివిజన్ పరిధిలో ఆక్రమణలకు గురవుతున్న చెరువులు, వంకలు, వాగులపై ఆయన స్పందించి మీడియాతో సోమవారం మాట్లాడారు. అక్రమ దారులు, కబ్జాదారులు ప్రస్తుతం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అయినా చెరువులు వంకలు వాగులు కాలువలు పైన పడి ఆక్రమణలు చేసి, ప్లాట్లుగా మారుస్తున్నారని, అలాగే కొంతమంది చెరువులో మట్టిని తీసి వెంచర్లుకు తరలించడం, వివిధ రకాలుగా చెరువు మట్టిని వాడుకోవడం మా దృష్టికి వచ్చిందని దీనిపైన రెవిన్యూ సహకారంతో క్షేత్రస్థాయిలో పర్యటించి, తిరుపతి డివిజన్ పరిధిలో ఆక్రమణలకు గురవుతున్న చెరువులు కుంటలు, వాగులు వంకలు, కాలువలు సర్వే చేయించి , ఆక్రమణలు రుజువైతే ఆక్రమణదారులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే చెరువులకు నీటి కుంటలకు ఉపాధి హామీ పథకం కింద ట్రించ్‌లు కూడా కొట్టడం జరుగుతుందన్నారు. చెరువుల కింద, సప్లై ఛానల్ వాగులకు నీటి కాలువలకు కచ్చితంగా బఫర్ జూన్ ఉంటుందని, వాటిని ఎలాంటి పరిస్థితుల్లో ఆక్రమణలు చేయకూడదన్నారు, ఒకవేళ ఆక్రమణలు చేసి నిర్మాణం చేపడితే, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చర్యలు తీసుకోబడుతుందన్నారు. చెరువు లేదా కుంట ఏదైనా ఆక్రమణకు గురైనప్పుడు వెంటనే మేము క్షేత్రస్థాయిలో పర్యటించి రెవిన్యూ అధికారులకు తెలియజేస్తామని, రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు కూడా వెంటనే స్పందించి ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయాలన్నారు. చెరువులు, కుంటలు, వాగులు, వంకలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడుకొని భవిష్యత్ తరాలకి నీటివనరులను అందించాలన్నారు.



## ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై అవగాహన

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** త్వరలో ప్రవేశపెట్టబడే ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణపై జిల్లాలోని 11 డిపో మేనేజర్లకు జిల్లా ప్రజా రవాణా అధికారి జి.నరసింహులు సోమవారం స్థానిక అలిపిరి డిపో నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై డిపో మేనేజర్లతో చర్చించారు.సమావేశంలో భాగంగా మెకానికల్ అలాగే ఆపరేషన్స్ కు సంబంధించిన పారామీటర్లను సమీక్షించి,వాటిని మెరుగుపరచుకోవడానికి తీసుకోవలసిన చర్యలు,అదేవిధంగా ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేందుకు వాహనాల షెడ్యూల్లో మార్పులు,చేర్పులు గురించి డిపీటిఓ తగు సూచనలు అందజేశారు. త్వరలో రాబోయే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని అన్ని డిపోల నుంచి ప్రత్యేక సర్వీసులను ప్రముఖ శైవక్షేత్రాలకు నడపడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని,భక్తుల రద్దీకి అనుగుణంగా సర్వీసులను నడపాలని ఆయా డిపో మేనేజర్లను ఆదేశించారు.సమావేశంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాథ్, తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ తోపాటు జిల్లాలోని 11 డిపోల మేనేజర్లు పాల్గొన్నారు.



## పల్లెలకు అభివృద్ధి పండగ తీసుకొచ్చాం : ఎమ్మెల్యే గురజాల

**– గుడిపాల మండలంలో రూ.1.44కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తిచేశాం.. పల్లెలకు నిజమైన అభివృద్ధి ఒక పండగ వాతావరణంలో తీసుకొచ్చామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోమవారం గుడిపాల మండల పరిధిలో 11 గ్రామాల పరిధిలో రూ. 1.44 కోట్లతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, గ్రామ సచివాలయ భవనం, ప్రహరీ నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేశామన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపాలనలో గ్రామీణ పాలన, అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఐదేళ్ల కాలంలో ఎక్కడ ఒక సిమెంట్ రోడ్డు వేయలేదని, అభివృద్ధి నోచుకోలేదని ఎమ్మెల్యే తెలిపా రు. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి తొమ్మిది నెలల్లోనే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేశామని, మండలంలో సుమారు రూ. 7 కోట్ల వ్యయం చేసినట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, రాబోయే మూడు నెలల్లో మిగిలిన హామీలు అమలు చేస్తామన్నారు. రైతులకు మంచి జరిగుతుందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. కూటమి పార్టీలన్నీ ఐక్యమత్యంగా కలిసి ఉండి, ప్రజలతో సమరస్యంగా మెలిగి అభివృద్ధి పనులు చేసుకోవాలన్నారు. సోమవారం కార్యక్రమంలో కొత్తకోట, సీఎం కొత్త ఇండ్లు, గంగనపల్లి,13 గొల్లపల్లి, రాగిమానుపెట్టడ, బంధార్లపల్లి, మంకాలకుప్పం, గట్రాళ్లమిట్ట, మండి కృష్ణాపురం గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, 197 రామాపురంలో శ్మశాన ప్రహరీ, కుప్పిగానిపల్లిలో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజ్, తహసిల్దార్ జయంతి, డీఈలు నవీన్‌కుమార్, ప్రసాద్‌నాయుడు, తెదేపా మండల అధ్యక్షులు సుబ్రహ్మ ణ్యం నాయుడు, చిత్తూరు జనసేన ఇన్చార్జ్ ఆరణి కవిత, బాలాజీ నా యుడు, తెదేపా నాయకులు సుమతి, అనిల్, జయలక్ష్మి, హరి, జనసేన అధ్యక్షులు రూప్‌కుమార్, భాజపా అధ్యక్షులు రమాదేవి, స్థానిక సర్పం చులు, ఎంపీటీసీలు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల.. దీర్ఘకాలిక సమస్యలను పరిశీలించండి

**–మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి ఏపిఈసిఈఎ 3045 విజ్ఞప్తి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిశీలించాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఈసిఈఎ–3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కిరణ్ కుమార్ రెడ్డిని 3045 అసోసియేషన్ నాయకులతో సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ..2022 వేతన సవరణలో భాగంగా పెరిగిన జీతభత్యాలు తాలూకా అరియర్స్ ను వెంటనే ఇప్పించవలసిందిగా కోరారు. వేతన సవరణలో విద్యుత్ కార్మికులకు జీతభత్యాల పెంపు విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, అరియర్స్ కచ్చితంగా ఇస్తామని విద్యుత్ యాజమాన్యం చెబుతున్నప్పటికీ.. ఇప్పటికీ జాప్యం జరుగుతోందని వాపోయారు. 2022 సంవత్సరానికి ముందు వరకు 15 ఏళ్ల సర్వీస్ అనుభవానికి ఒక ఇన్సెంటివ్ ఇవ్వడం జరిగింది. 2022 పిఆర్సి తరువాత సర్వీస్ ఇన్సెంటివ్ ఆపేశారని,కావున ప్రతి 10,15,20 ఏళ్ల అనుభవానికి మూడు సర్వీస్ ఇన్సెంటివ్ లను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న బట్టల దుకాణాలలో,ప్రైవేట్ కంపెనీలలో,షోరూమ్ లలో పనిచేసే కార్మికులకు సైతం గ్రాట్యుటీ ఇస్తున్నారు. అలాంటిది 25 నుండి 30 సంవత్సరాలు విద్యుత్ సంస్థలో పనిచేసిన కార్మికులను ఒట్టి చేతులతో పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఇప్పటికైనా విద్యుత్ యాజమాన్యం స్పందించి,విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు వారికి రావాల్సిన గ్రాట్యుటీని చెల్లించాలని అన్నారు. ప్రమాదాల బారిన పడుతూ అలాగే ఎలక్ట్రికల్ యాక్సిడెంట్లలో పనిచేస్తూ మరణిస్తున్న వారు అధిక శాతం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులే.కావున వారికి మెడికల్ అలాగే రిస్క్ కవరేజీలను పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఈపీఎఫ్ రికవరీ గ్రాస్ శాలరీ పైన చేయడం ద్వారా ఆర్థికపరమైన ప్రయోజనాలతో పాటు ఈ డి ఎల్ ఐ స్కిల్ ద్వారా కార్మికుడు కుటుంబానికి పూర్తిస్థాయిలో ప్రయోజనాలు పొందుతారని అభిప్రాయపడ్డారు.ఏపీ జెన్కో, ట్రాన్స్కో,డిస్కం లలో ఈ మధ్యకాలంలో జాయిన్ అయిన కార్మికులందరికీ పాతవారితో సమానంగా జీతాలు చెల్లించాలని అన్నారు. విద్యుత్ సంస్థలో మూడు దశాబ్దాలకు పైబడి ప్రస్తుతం వరకు 24 గంటలు పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ,అదేవిధంగా సంస్థలో విలీనంపై శాశ్వత విధానాన్ని రూపకల్పన చేసి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని సుధాకర్ కోరారు. కార్యక్రమంలో 3045 అసోసియేషన్ మదనపల్లి జాయింట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, కలికిరి డివిజన్ అధ్యక్షుడు ఎంఆర్.భాస్కర్,ఈ హెచ్ టి లైన్స్ ప్రెసిడెంట్ జె.రెడ్డప్ప,జిల్లా నాయకులు వెంకటరత్నం, రఘునాథరెడ్డి,ప్రసాద్అ,లి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విశ్వకర్మ యోజన పథకాన్ని లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టండి

**– బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఓబీసీ రాష్ట్ర నేత అట్లూరి శ్రీనివాసులు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ చేతివృత్తుల వారి నైపుణ్యం పెంపొందించుకోవడానికి ఆర్థికంగా బలపడాలని ఆలోచనతో పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఓబీసీ రాష్ట్ర నేత అట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం చిత్తూరు జిల్లాలో జిల్లా కలెక్టర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు ఇతర బిజెపి నాయకులు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్ తో మాట్లాడుతూ మీరు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఈ పథకంపై దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా ట్రైనింగ్ క్యాంపులు నిర్వహించడంజరుగుతుందని,శిక్షణ పూర్తి చేసుకున్న రుణగ్రహీతలకు రోజువారి అందిస్తున్న సైఫండ్ 500 రూపాయలు, శిక్షణ పూర్తి చేసుకున్న రుణ గ్రహీతలకు టూల్ కిట్స్ 15 వేల రూపాయల విలువతో కూడినది ఇంతవరకు సంబంధిత వ్యక్తులకు అందలేదని, సాంకేతిక కారణాలతో బ్యాంక్ అధికారులు ఋణాలు ఇవ్వడం లేదని, లబ్ధిదారులకు ఎలాంటి పూచికత్తు లేని ఋణాలు అందించాలని తెలియజేశామన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరతగితన ఋ ణాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు రవి, చిత్తూరు సౌత్ మండల అధ్యక్షులు సురేష్ , మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రెడ్డి మస్తాన్, సెంట్రల్ మండల ప్రధాన కార్యదర్శులు కె. శ్రీనివాసులు, ఈ. ప్రసన్న కుమార్, మండల కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమంలో పాల్గొనడానికి తిరుపతి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.

**ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో పాల్గొనేందుకు సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పుష్పగుచ్ఛానందించి సాదర స్వాగతం పలికిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని.

**సీఎంకి ఆత్మీయ స్వాగతం పలికిన డాలర్స్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి ఆశ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్పో తిరుపతి –2025 కార్యక్రమం ప్రారంభోత్సవానికి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న నేపథ్యంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, జిల్లా అధికారులు, సీఎం చంద్రబాబుని కలిసిన వారిలో ఉన్నారు.

**సీఎంకు ఎమ్మెల్యే బొజ్జల ఘన స్వాగతం**

**రేణిగుంట, శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. తిరుపతి ఎయిర్పోర్ట్ స్వాగతం పలికి. గుడిమల్లం ఆలయ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

**సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే అమర్ స్వాగతం**

**పలమనేరు మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబునాయుడుకు రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా ప్రముఖులతో కలసి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి స్వాగతం పలికారు. తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్లో సోమవారం జరిగిన అంతర్జాతీయ దేవాలయాల సమ్మేళనానికి విచ్చేసిన ఆయన్ను మర్యాదపూర్వకగా కలసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దుగ్గిమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్, నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తదితరులు పాల్గొన్నారు.

**సీఎంకు ప్రభుత్వ విప్ స్వాగతం**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం పలికిన రాష్ట్ర ప్రభుత్వ విప్, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్ పలికారు.

**చంద్రబాబుకి ఆదిమూలం ఘన స్వాగతం**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ దేవాలయాల మహా కుంభ్ సదస్సు కార్యక్రమం కొరకు విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకి తిరుపతి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం. నియోజకవర్గంలో జరిగే సూరిటిపల్లి శ్రీ పల్లె కొండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు.















# గొల్లపల్లిలో గంగమ్మను దర్శించుకున్న- ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్‌న్యూస్ :** మండలంలోని కొలమాసనపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న గొల్లపల్లి గ్రామంలో గంగమ్మ తల్లిని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి వేడుకున్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు మనందరిపై ఉండాలని, ఆ అమ్మవారి చల్లని చూపుతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భం గా జాతర నిర్వహకులు, గ్రామస్తులు ఆయన్ను ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టీడీపీ నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్,వెంకటరత్నం, జగదీష్ నాయుడు, రామూర్తి నాయుడు, సెల్వ రాజ్, వెంకటముని రెడ్డి,నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు డిజిటల్ గుర్తింపు కార్డులు పొందండి



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కోసం రైతులు డిజిటల్ గుర్తింపు కార్డులు పొందాలని తొట్టంబేడు మండల వ్యవసాయ అధికారి నాగోలు సురేంద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు సేవా కేంద్రాల్లో ఈ నెల 28వ తేదీలోగా రైతులు ఈ డిజిటల్ గుర్తింపు కార్డులు పొందాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ గుర్తింపు కార్డు కోసం రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ నంబరు లింక్ అయిన ఫోన్ తీసుకుని వెళ్లాల్సి ఉంటుందన్నారు. రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదిస్తే రైతులు వివరాలు నమోదు చేసుకుని డిజిటల్ గుర్తింపు కార్డులు ఇస్తారని తెలిపారు. డిజిటల్ గుర్తింపు కార్డులు లేకపోతే పంటల బీమా, పీఎం కిసాన్ యోజన, పంటనష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీ పథకాలకు అర్హత కోల్పోతారని తెలిపారు. ఈ పథకాలు పొందాలంటే ప్రతి రైతు డిజిటల్ గుర్తింపు పొందాలన్నారు. రైతులు ఒకవేళ రైతు సేవా కేంద్రంలోకి వెళ్లలేక పోతే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు. ఓటీపీ చెబితే విశిష్ట గుర్తింపు కార్డు నంబరు పొందవచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశం వినియోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రైతుల రిజిస్ట్రేషన్ రైతు క్షేత్రంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ను వ్యవసాయ శాఖ అధికారిని హేమలత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలతూరు, కత్తిరి పల్లి, అమ్మపల్లి సచివాలయంలో రైతు క్షేత్రాన్ని ఆమె తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతు సేవ కేంద్రంలో జరుగుతున్నది, ఫిబ్రవరి 28 చివరి తేదీ అన్నారు. రైతు సేవ కేంద్రాల్లో మీ ఆధార్, 1బి, ఆధార్ లింక్ అయిన మొబైల్ ను తీసుకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోండి, మీకు తెలిసిన రైతులు, బంధువులకు, వేరే ఊళ్లల్లో ఉన్న రైతులు ద్వారా కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు, లేనిచో నెక్స్ట్ విడత పీఎం కిసాన్ నగదు పడదు, ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. సోమవారం పానాటూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగాడాక్టర్ రష్మిత మాట్లాడుత ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత సూచించారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. పానాటూరు గ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, ప్రియాంక, వీరలక్ష్మి, కలయివాని, భారతి, సుజాత, 104 సిబ్బంది ప్రవీణపాల్గొన్నారు.

# జనసేన నాయకుడుకు శ్రద్ధాంజలి

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం బండారు పల్లి గ్రామం జనసేన పార్టీ క్రియాశీల సభ్యుడు యం.రాజేష్ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం చాలా బాధాకరం. వారి భౌతిక కాయానికి శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని, క్రియాశీల సభ్యత్వం ద్వారా 5 లక్షల రూపాయల భీమా అందిస్తామని, ఇద్దరి పిల్లలు చదువుల బాధ్యత చూసుకుంటామని బరోసా ఇవ్వడం జరిగింది.



# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించండి : అదనపు కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చే వినతులను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 15 మంది, నేరుగా మరో 27 మంది వచ్చిన వినతులను అందించారు. టౌన్ క్లబ్‌కు టిడిఆర్ బాండు ఇప్పించాలని, వార్డుల్లో నెల కొన్ని సమస్యలను పరిష్కరించాలని, సచివాలయ కార్యదర్శులు బది లీలకు అవకాశం కల్పించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, అన్నా అనిత, రేవతి, కల్పన, శైలజలు వినతి పత్రం అందించారు. నగర పాలక సంస్థ ఉద్యోగులకు తోకేవాకం వద్ద ఇంటిస్థలాలు ఇవ్వాలని యూనియన్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ గృహాల కోసం డబ్బులు కట్టామని, ఇవ్వలేదు ఇప్పిం చాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, గోవింద నగర్ లో అక్రమం గా బోర్ వేసి వినియోగిస్తున్నారు చర్యలు తీసుకోవా లని, కొర్లగుంట మారుతీనగర్ నందు మురుగునీటి కాలువలు పునర్నిర్మించాలని, బి.పి.ఎస్. చేసుకున్న నీటి పన్ను ఎక్కువ వస్తోందని, రవీంద్ర నగర్ నందు వాటర్ లైన్ ఏర్పాటు చేయాలని, ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని, వినాయక సాగర్ నందు త్రాగునీటి వసతి కల్పించాలని ప్రజలు కోరారని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి. పి. మహాపాత్ర, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# దోమలు బెడద నివారించండి - బిజెపి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం పరిధిలో దోమలు బెడద రోజు రోజుకూ అధికమవుతోంది. వెంటనే శ్రీకాళహస్తి మున్సిపాలిటీ అధికారులు దోమలు బెడద నివారించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు నుండి పెద్దల వరకు దోమకాటుకు గురవుతూ అనారోగ్యాలు బారినపడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. సాధారణంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దోమలు నివారణ చర్యల్లో భాగంగా ప్రతి వీధిలో మందులతో పిచికారి చేయడం, మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వదిలి దోమలు నివారణ జరుగుతుంది. శ్రీకాళహస్తి పట్టణంలో మీరు దిశగా మున్సిపాలిటీ చర్యలు చేపట్టక పోవడంతో దోమలు విపరీతంగా పెరిగి పోయాయి. పైగా చలికాలం కావడంతో ప్రజలు దోమల బెడదతో పాటు అనేక రకాలు విషజ్వరాలతో అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ కమీషనర్ పై అంశంపై దృష్టి సారించి వెంటనే పట్టణంలో అన్ని ప్రాంతాలలో దోమల నివారణకు చర్యలు తీసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి పుణ్యం ఢిల్లీ కుమార్, మాజీ పట్టణ కార్యదర్శి, రాజ నరసింహులు. తదితరులు పాల్గొన్నారు.



# సత్యవేడు ఇంచార్జ్ తహసీల్దారుగా రాజశేఖర్ బాధ్యతలు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ఇంచార్జ్ తహసిల్దార్గా రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ తహసిల్దార్గా పనిచేస్తున్న టీవీ సుబ్రహ్మణ్యం డిప్యుటేషన్ ఉత్తర్వులపై జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు.ఈ నేపథ్యంలో వరదయ్యపాలెం తహసిల్దార్గా పని చేస్తున్న రాజశేఖర్ ను సత్యవేడు తాహసిల్దార్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ క్రమంలో సత్యవేడు ఇన్చార్జ్ తహసీల్దారుగా రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

# గురప్ప స్వామి గర్భాలయానికి ద్వారబంధ ప్రతిష్ఠాపన

**పాకాల మేజర్‌న్యూస్:** రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మనిపి రెడ్డిపల్లి గురప్పస్వామి గర్భాల యానికి ద్వారబంధ ప్రతిష్ఠాపన ఆలయం వద్ద పనులు ప్రారంభించారు. ఆలయ దోర బంధాన్ని ఉచితంగా తయారు చేసిన బాబు ఆచారికి నాంపల్లి రాజశేఖర్ దంపతులు కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి ఘనంగా సన్మానించారు. తరతరాలుగా ఎంతో పవిత్రంగా భా వించి పూజించి ఆరాధించే గురప్ప శివాలయానికి రూ. 70వేలు ఖర్చుతో సేవతో కూడిన ద్వార బంధాన్ని తయారుచేసి సోమవారం ఉదయం ప్రతిష్ఠాపన జరిగింది. శివరాత్రి మహోత్సవ శుభ సంద ర్భంగా మండలంలోని మనపిరెడ్డి గ్రామంలో గురప్ప స్వామి శివాల యంలో ప్రతి ఏడాది ఘనంగా శివరాత్రి మహోత్సవ జాగారాలు చేస్తుంటారని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు . ఈ సందర్భంగా గర్భాలయానికి రాజశేఖర్ కుటుంబ సభ్యులు సహకారంతో ద్వార బంధాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈనెల 26వ తారీఖున జరుగనున్న శివరాత్రి మహోత్సవానికి ముందుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఈ ద్వారబంధ ఏర్పాటు కార్యక్రమంలో నాంపల్లి రాజశేఖర్, గౌరమ్మ, సురేష్, అరుణ, రామ్మూర్తి, వరలక్ష్మి, రాజేష్, శ్యామలమ్మ, శంకరమూర్తి, మోహన్ ,కృష్ణమూర్తి, ఆలయ పెద్దలు పాల్గొన్నారు. దాత బాబు ఆచారిని గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ నిర్వాహకులు నాంపల్లి రాజశేఖర్ కుటుంబ సభ్యులు దృశ్యాలతో పుష్పమాలతోను సన్మానించారు . సోమవారం ఉదయం గురప్ప స్వామికి అభిషేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు.



# మండల అభివృద్ధికి అందరూ సహకరించాలి



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసిమెలిసి అభివృద్ధికి సహకరించాలని ఎస్ఆర్ పురం ఎంపీపీ సరిత అన్నారు సోమవారం ఎస్ఆర్ పురం మండల కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిత అధ్యక్షతన నిర్వహించారు.... ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు వారి అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు. అలాగే వేసవిలో త్రాగు నీరు ఎక్కడైనా ఇబ్బంది ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తెలియజేసిన వెంటనే త్రాగునీరు కల్పిస్తామని ఎంపీడీవో మోహన మురళి తెలిపారు అలాగే రెవెన్యూ సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని తాసిల్దార్ లోకనాథ పిళ్ళై తెలిపారు అలాగే ఈవోపీఆర్డి కోదండరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించవలెనని ఆదేశించారు. అదేవిధంగా నీటి ట్యాంకులు 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయవలెనని పరిశుభ్రమైన త్రాగునీరు అందించవలెనని తెలిపినారు, మరియు ఎస్ డబ్ల్యు పి సెంటర్లో అన్నీ కూడా ఫిబ్రవరి ఎవరినాటికి పూర్తిస్థాయిలో పనిచేయవలెనని మరియు తడి చెత్త పొడి చెత్త సేకరించి తద్వారా ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలకు తరలించి వాటి ద్వారా వర్మి కంపోస్టు మొదలైన తయారు చేయవలసినదిగా సర్పంచులను కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి వ్యవసాయ అధికారి నర్మదా ఏపిఎం రోజా ఏపీవో చంద్రశేఖర్ పశువైద్యాధికారి విద్య శ్రీ విద్యుత్ శాఖ ఎంఈఓ అరుణాచలం రెడ్డి ఎంఈఓ సబర్మతి. ఆర్డబ్ల్యూస్ కుమార్ పి ఆర్ ఏ ఈ సునీల్ సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈనెల 21న మాతృభాషా దినోత్సవం



**పలమనేరు మేజర్ న్యూస్ :** ఈ నెల 21వ తేదీన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షు,కార్యదర్శులు పి. తులసీనాథం నాయుడు పుష్పాలు తెలిపారు. తెలుగు భాషలో ప్రావీణ్యం చూపుతున్న 40 మంది విద్యార్థులకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. జాయినింగ్ ద డాట్స్ వారి సహకారంతో 5 వేల మంది పిల్లలకు నీతి పద్యాలు పుస్తకాలు అందిస్తామన్నారు. రేవనూరు మురళీమోహన్ తాను చదివిన కీలపట్ల పాఠశాలలో 20 మంది విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తామన్నారు.

# రెవెన్యూ సదస్సులలో అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## నిర్ణీత గడువులోపు పరిష్కరించండి చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అందిన అర్జీల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ సదస్సులలో అందిన అర్జీలు పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ఫైల్ పెండెన్సీ, 22ఏ ఫైల్స్, మ్యూటేషన్‌లకు సంబంధించిన అంశాలపై ఆర్డీఓలు, తహసిల్దార్లు, డిటిలు, ఆర్ఐలు, మండల సర్వే యర్లు సంబంధిత రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో అందిన అర్జీల పరిష్కారానికి ఆర్డీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, ప్రతి అర్జీ కి ఇచ్చిన ఎండార్స్మెంట్లను ఆడిట్ చేయడం జరుగుతుందని, సంబంధిత ఆర్డీఓలు వారి పరిధిలోని మండలాలలో పర్యటించి ఎండార్స్మెంట్లను పరిశీలించాలన్నారు. ఎండార్స్మెంట్లు నాణ్యతతో అర్థవంతంగా ఉండా లని, రీ ఓపెన్‌కి అవకాశం లేకుండా అర్జీదారుని సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని ఈ దిశగా పనిచేయాలని ఆదేశించారు. ఎండా ర్స్మెంట్ ఇచ్చే విషయంలో వీఆర్వోలకు తహసిల్దార్లు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ అర్జీల పరిష్కారానికి ఒక ప్రణాళిక ప్రకారం మార్చి ఎనిమిదో తేదీలోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. ఇంటిపట్టాల నిమిత్తం దరఖాస్తు చేసుకు న్న వారికి అసైన్మెంట్ కమిటీలో ఆమోదం అనంతరం అర్హులకు ఇస్తామన్నారు. ఫైల్ పెండెన్సీ లేకుండా పనిచేయాలని, మీ సేవా నుండి రెవెన్యూ సేవల నిమిత్తం అందే అర్జీలను సకాలంలో పరిష్కరిం చేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. జనన ధ్రువపత్రాలు మంజూరు, ఆర్ఓఆర్, మ్యూటేషన్స్, 22ఏ ఫైల్స్ సంబంధించి తహసి ల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ఫైల్స్‌ను పూర్తి చేయాలన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నీవాస్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో పండి తులు వేదశీర్వచనం అందించగా అదనపు ఈఓ వెంకయ్య చౌదరి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్ర పటాన్ని అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయం అధికారులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచే విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేపట్టాం. 42% రిజర్వేషన్ బడుగుబలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు.





# శివయ్య బ్రహ్మోత్సవాలకు జడ్జిలకు ఆహ్వానం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి అడిషనల్ డిస్టిక్ జడ్జి శ్రీనివాస్ నాయక్. సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియని మహాశివరాత్రిబ్రహ్మోత్సవాలకు విచ్చేయవలసిందిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి సోమవారం కోరారు.

2025 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్ కృష్ణారెడ్డి. దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులను మోసం చేస్తున్న మోసగాడిపై కఠిన చర్యలు తీసుకోండి

## టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీ.ఆర్ నాయుడు




**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల సమాచారం అనే ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పరిచి ఆ గ్రూపులో ప్రొఫైల్ ఫోటోగా తన ఫోటో పెట్టుకుని భక్తులను మోసం చేస్తూ మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు విజిలెన్స్, పోలీసు అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలి మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు ఫోటోను హైదరాబాద్?కు చెందిన మహమ్మద్ జావేద్ ఖాన్ అనే వ్యక్తి తిరుమల సమాచారం అని ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి అందులో ముఖ్యంగా విదేశాలలో నివసించే భారతీయులను వీఐపీ బ్రేక్ దర్శనం, ఆర్జిత సేవా టికెట్లు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేస్తున్నాడని అలా అతడి మాయమాటలు నమ్మి కొంత మంది భక్తులు డబ్బులు చెల్లించి మోస పోయామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీ.ఆర్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు విషయం తెలుసుకున్న బీఆర్ నాయుడు పోలీసులు విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఆ ఫోన్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేయడంతో భక్తులను మోసం చేస్తున్న వ్యక్తి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి చెందిన మహమ్మద్ జావేద్ ఖాన్‌గా గుర్తించి తదుపరి చర్యలు తీసుకోవడం కోసం పోలీసులు సిద్ధమయ్యారు.

# ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో 500 గుండె బైపాస్ శస్త్రచికిత్సలు విజయవంతం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గత 18 నెలల కాలంలో ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో 500 గుండె బైపాస్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు సోమవారం పత్రికా విలేకరుల సమావేశంలో డా.పి.త్రిలోక్, శస్త్ర చికిత్స నిపుణుడు మాట్లాడుతూ ఎంతో క్లిష్టమైన కేసులు సైతం 99.9% సక్సెస్ రేట్ తో పూర్తి చేశామని తెలిపారు. డా. సునంద కుమార్ రెడ్డి, డైరెక్టర్, 18 నెలలకు ముందు ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో సర్జరీలు ప్రారంభించినప్పుడు మొదటి 50 రోజుల్లో 50 కేసులు విజయవంతంగా చేసామని ఆ విజయాన్ని అలాగే కొనసాగించామని, వైద్య రంగంలో ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ అరుదైన సేవలని అందించడంలో ముందుంటుందని, ఈ విజయం సాధించ డానికి కారణం మా దగ్గర గుండె సంబంధిత అనుభవం కలిగిన నిపుణుల బృందం ఉండటమేనని, ఆపరేషన్ తర్వాత కావలసిన సెపరేట్ కార్డియాక్ మరియు పోస్ట్ ఆపరేటివ్ కేర్ ఉండటమే అని తెలిపారు. డా. శ్రీధర్ ముని, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ, 18 నెలల్లో 500 గుండె బైపాస్ సర్జరీలు విజయవంతం గా పూర్తి చేయడం రాయలసీమలోనే మొట్ట మొదటి హాస్పిటల్ ఆస్టర్ నారాయణాద్రి కావడం చాల గర్వంగా ఉందని, ఇక్కడ సర్జరీలు ప్రారంభించకముందు ప్రజలు ఎంతో డబ్బులు ఖర్చు పెట్టి వెల్లూరు, చెన్నై, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి ఎంతో ఇబ్బందులు పడేవారని, మన ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో సర్జరీలు ఆరోగ్య శ్రీ స్కీంలతో ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి సేవలని అందరు ఉపయోగించు కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.ప్రసాద్, డైరెక్టర్, డా. శ్రీకాంత్, అనస్థీషియాలజిస్ట్ , డా. ప్రతిమ, చీఫ్ మెడికల్ సర్వీసెస్,డా. సుమంత్ రెడ్డి కార్డియాలజిస్ట్ కూడా ఈ విధానానికి సంబంధించిన తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116




# అంగన్వాడీలు హామీలు నెరవేర్చకుంటే ఉద్యమాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీలు న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చకుంటే మరో చారిత్రాత్మక ఉద్యమాలు నిర్వహిస్తామని సిఐటియు నాయకులు అన్నారు. అంగన్వాడీలను విస్మరించిన జగన్ ప్రభుత్వానికి గత ఎన్నికల్లో ఏ గతి పట్టిందో. కూటమి ప్రభుత్వానికి సైతం అపరిస్థితి ఎదురవ్వడం ఖాయమని హెచ్చరించారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియు అనుబంధ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలన ఓడ మల్లన్న సామెతను గుర్తు చేస్తోందని విమర్శించారు. అంగన్వాడీల హామీలపై నీళ్లొదిలిన జగన్ కు వ్యతిరేకంగా అంగన్వాడీలు 42 రోజుల పాటు చారిత్రక ఉద్యమం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం సైతం అంగన్వాడీలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తోందంటూ మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలు వేతనాలు పెరుగుదల గురించి ఇతర సమస్యలు గురించి చర్చించాలన్నారు. 11 రకాలు హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, రేవతి, మల్లీశ్వరి, మాధవి, నాగరాజమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ లోన్లపై బ్యాంక్ అధికారులతో ఎంపీడీఓ చర్చ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న బీసీ కార్పొరేషన్ లో సంబంధించి 432 దరఖాస్తులు రావడంతో దీనికి సంబంధించి కార్వేటినగరంలో ఉన్న బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం బ్యాంక్ అధికారులతో లబ్ధిదారులు వారి బ్యాంకు ఖాతాలకు సంబంధించి దరఖాస్తులు ఏ బ్యాంకు ఇచ్చారు వారికి దరఖాస్తులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం ఉద్యోగస్తులకు పనిభారం తగ్గించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు హేతుబద్ధీకరణ విషయంగా వెలగపూడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గ్రామ వార్డు సచివాలయం శాఖ మంత్రి డోల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు సమాఖ్య సంఘం తరుపున ఏర్పేడు మండలానికి చెందిన రాష్ట్ర అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సచివాలయ%శీ% ఉద్యోగులు సమస్యల పైన వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొబేషన్ కాలానికి సంబంధించి సర్వీసు లెక్కించి నోషనల్ ఇంక్రిమెంట్స్ అందించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే మధ్యంతర భృతి ప్రకటించి పీఆర్సి కమిషన్ వేయాలని. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలలో అవకాశాలు కల్పించాలని. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతో సమయ పాలన లేకుండా ఆదివారాలు సెలవు రోజులు పండుగలు అనేమాటే లేకుండా ప్రతి రోజూ పని చేయాలి అనే విధానంతో హుకుం జారీ చేస్తున్న ఉన్నతాధికారులకు సెలవు రోజుల్లో ఎటువంటి విధులు కేటాయించని. విధంగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి. సచివాలయం ఉద్యోగులకు ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తయినటువంటి సందర్భంగా సాధారణ బదిలీలకు అవకాశం కల్పించాలి అని కోరారు. గతంలో ఇచ్చినటువంటి బదిలీల్లో ఐదు సంవత్సరాలు సీలింగ్ ఉండడం వలన చాలామంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీలకు అవకాశం లేకుండా పోయింది. సచివాలయ ఉద్యోగులపై బహుళ శాఖా విధానం లేకుండా చేసి ఉద్యోగులపై వారు మాత్ర శాఖ మాత్రమే అజమాయిసి ఉండాలని కోరారు. సచివాలయ ఉద్యోగులకు అంతర్ జిల్లాల బదిలీలను మరో మారు కల్పించాలని ఇప్పటికే ఐదు సంవత్సరాలు నుండి నాన్ లోకల్ కేటగిరీలో వివిధ జిల్లాల్లో కుటుంబాలకు దూరంగా ఉద్యోగాలు చేస్తూ తీవ్రమైనటువంటి మానసిక క్షోభ అనుభవిస్తున్నాము కావున మానవతా దృక్పథంతో మా యొక్క వినతిని పరిష్కరించి అంతర్ జిల్లాలు బదిలీలకు అవకాశం కల్పించాలని మనవి చేశారు. ఈ సమావేశంలొ మంత్రి మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ రేషనల్లైజేషన్ పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది వారిని ఏబిసి కేటగిరీలగా హేతుబద్ధీకరిస్తామని తెలియజేశారు. సీనియర్ అధికారులతో కమిటీ వేసి సర్విస్ నిబంధనలు రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. రత్నం పుట్టి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిపురం హరి, కోలా నాగబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నగరి మున్సిపాలిటీ పరిధిలో ఆటో కార్మికుల దగ్గర అధిక వసూలు చేయడాన్ని రద్దు చేయాలి

**– చిత్తూరు కలెక్టర్ కార్యాలయం దగ్గర నగరి ఆటో కార్మికుల ధర్నా**



**నగరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా లేని విధంగా నగరిలో ఆటో కార్మికులకు 30 లేఖ 40 రూపాయలు వసూలు చేయడాన్ని నిలిపివే యాలి ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐ టియుసి జిల్లా అధ్యక్షులు నాగరాజ్ డిమాండ్ చేశారు. నగరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆటో కార్మికులతో కలిసి చిత్తూరు కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆటో కార్మికుల దగ్గర అధిక వసూలను రద్దు చేయాలని కోరుతూ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శేఖర్ లాజర్ గోపాల్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు నాగరాజ్ ఆటో వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఆటో కార్మికుల దగ్గర రోజుకు 30 రూపాయలు వసూలు చేయడం లేదు. కానీ ఒక నగరిలో మాత్రం టెండర్లు ఎక్కువ పెట్టినమని బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఈరోజు ఉమ్మడి జిల్లాలో ఉన్న రెండు కార్పొరేషన్లు 5 మున్సిపాలిటీలో కూడా అధిక మొత్తంలో ఆటో కార్మికుల నుంచి వసూలు చేయడం లేదు .కావున ఇప్పటికైనా అధికారులు న్యాయబద్ధంగా నామమాత్రపు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరఫున ఏదైనా జీవో ఉన్నదా ఉంటే జీవో ప్రకారం వసూలు చేయాలని కోరారు .ఈరోజు ఆటో కార్మికులు డీజిల్ రేట్లు పెరిగి, ప్యాసింజర్లు తక్కువ డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రామాలలో ఉన్నటువంటి ప్రజల్ని పట్టణానికి తీసుకువచ్చి తర్వాత వారిని భద్రంగా తీసుకుపోయి గ్రామాల్లో చేర్చే బాధ్యత ఆటో కార్మికులు చేస్తున్నారు. ప్రభుత్వ ఆర్టీసీ బస్సు కూడా నడుపలేని రూట్ లలో కూడా ఆటో కార్మికులు ఆ గ్రామ ప్రాంతాలకి ఆటోలు నడుపుతున్నారు. అలాంటి కార్మికులకు మున్సిపాలిటీలో నిధులు సమకూర్చుకోవడానికి విచ్చలవిడిగా టెండర్లు వదిలి కార్మికులు దగ్గర బలవంతపు వసూలు మానుకోవాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా టెండర్లు వదిలి కార్మిక సమస్యలను దృష్టిలో పెట్టుకోకుండా యధాప్రకారంగా వసూలు బలవంతంగా చేస్తామంటే అది కరెక్ట్ కాదు. నగరి ఎమ్మెల్యే కూడా కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నగరి మున్సిపాలిటీలో అధిక బలవంతపు వసూలు పైన చిత్తూరు కలెక్టర్‌కి ఏఐటీయుసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధించిన అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు నగరి సిపిఐ పట్టణ కార్యదర్శి వెలన్ చిత్తూరు పట్టణ ఎఐటియుసి నాయకులు గోపీనాథ్ మణి దాసరి చంద్ర రఘు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి విజయ కుమార్ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్ ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు గోపాల్ లాజర్ రాజు మున్నాభాయ్ బాబు గోవింద్ రెడ్డి(కుట్టి) రవి శివ ఆనంద రమేష్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని ఈ కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీవో కార్యాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తల అధ్యక్షురాలు విజయ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాల హామీలకు జీవోలు జారీ చేయాలని మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలని, అంగన్వాడి యూనియన్ ప్రధాన కార్యదర్శి మమత మాట్లాడుతూ అంగన్వాడి,మినీ అంగన్వాడీ,హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం ,విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని ,కరోన కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి అనేక సేవలు చేశారని,అటువంటి వర్కర్లకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, నెలకు 26,000/- రూ, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 05 లక్షలు వేతనం లో సగం పెన్షన్ ఇవ్వాలని ,మరణించిన వారికి 50 లక్షల బీమా పథకం అమలు చేయాలని, మెనూ చార్జీలను పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని, అంగన్వాడి వర్కర్లను ఎఫ్ఆర్ఎస్ విధానం నుండి మినహాయించాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్లకు ప్రమోషన్ల నిబంధనలు రూపొందించాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామన్న ముఖ్యమంత్రి మాటను నిలబెట్టుకోవాలని, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బద్వేల్ ప్రాజెక్టు పరిధిలో సాంకేతిక కారణాలవల్ల నిలిచిపోయిన అంగన్వాడీ వర్కర్స్ యొక్క వేతనాలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న సీమంతపు బిల్లులను చెల్లించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, నూతన పోషన్ ట్రాకర్ యాప్ ను రద్దు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య, విద్య, పోషకాహార సర్వీసుల ప్రైవేటీకరణ విరమించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, సార్వత్రిక ఆరోగ్య హక్కు కోసం చట్టం చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ గత సంవత్సరం 42 రోజులపాటు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె సందర్భంగా ఆనాడు సమస్యలన్నిటిని పరిష్కారం చేస్తామని వ్రాతపూర్వకంగా ఒప్పందం చేసుకొని నేటికీ ఏడాది పూర్తయినప్పటికీ హామీలకు సంబంధించిన జీవోలను జారీ చేయడంలో నూతన కూటమి ప్రభుత్వం జాప్యం చేయడం తగదని ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి అవసరమైన చర్యలను ప్రారంభించాలని లేనిపక్షంలో రానున్న కాలంలో మరో రాష్ట్ర వ్యాప్త పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఉన్న నాలుగు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ నాగరాజుకు, ఎంపీడీవో చంద్రమౌళికి అందజేశారు.

# కమ్యూనిస్టుల ఐక్యత సమాజానికి ఎంతో అవసరం

**-సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి. వెంకటరత్నం**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** దేశంలో వామపక్ష పార్టీల పునరేకికరణ ఎంతో అవసరమని,ఈ దేశానికి, సమాజానికి మేలు జరుగుతుందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి. వెంకటరత్నం అన్నారు. ఈనెల 23వ తేదీన విజయవాడలోని ఎంబి భవన్ ఆడిటోరియంలో రెండు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభ జరగనుంది. ఈ సందర్భంగా కార్యక్రమ గోడ పత్రికలను సోమవారం స్థానిక నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయంగా అంతర్జాతీయంగా కమ్యూనిస్టులు పీడిత ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో సూత్రబద్ధ చీలికలతో పాటు సూత్ర రహిత చీలికలు కూడా జరిగాయని తెలిపారు. విప్లవోద్యమం బలహీనపడటానికి ఈ అవాంఛనీయ చీలికలు ఒక కారణంగా కనిపిస్తోందన్నారు. వర్తమాన జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో విప్లవ సంస్థల మధ్య చీలికలను పాలకవర్గాలు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉందన్నారు. దోపిడీ వర్గ శక్తుల మధ్య ఐక్యత, పీడిత వర్గ శక్తుల మధ్య చౌలికలు సరికాదన్నారు. మార్క్సిజం- లెనినిజం- మావో ఆలోచన విధానం వెలుగులు భారతదేశంలో నూతన ప్రజాస్వామ్యక విప్లవ సాధనకై సాగే మార్గంలో రెండు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల విలీనం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ఈనెల 23వ తేదీన జరిగే కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విప్లవ శ్రేణులతో పాటు అభిమానులు, ప్రజాస్వామిక వాదులు కూడా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు లోకేష్, కుడుం విజయ్ కుమార్, మోహన్, పిడిఎస్యు నాయకుడు ధన శేఖర్, ఏపీ ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తల్లి మృతి.. తండ్రి జైలు పాలు... అనాథలైన పిల్లలు

**- ఆదుకోవాలంటూ తహశీల్దార్‌కి వినతి**
**- మృతురాలి పిల్లలను పరామర్శించి వివరాలు తెలుసుకున్న తహశీల్దార్**



**శాంతిపురం మేజర్‌న్యూస్:** మూడు రోజుల క్రితం శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ మదనపల్లి దళితవాడలో నివసిస్తున్న నిరుపేదరాలు మంగమ్మ ఆమె భర్త నిద్రిస్తున్న సమయంలో చంపేసిన సంఘటన అందరికీ తెలిసిందే .ఈ విషయంగా తల్లి మృతి చెంది, తండ్రి జైలు పాలు కావడంతో ముగ్గురు బిడ్డలు అనాథలు అయ్యారని దళిత నేతలు దేవరాజ్ మాదిగ, బాల చంద్రబాబు వీరి ఆధ్వర్యంలో తాసిల్దార్ కి రాతపూర్వకంగా వినతి పత్రం ఇవ్వడంతో స్పందించిన లిశాంతిపురం తాసిల్దార్ శివయ్య తక్షణమే తన సిబ్బందితో మృతురాల మంగమ్మ ఇంటిని పరిశీలించి వారి బంధువులను జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు . అలాగే ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు వారు చదువుకున్న చదువు వారి జీవనశైలి విధానం గురించి ఆరాధిస్తూ బిడ్డలు తన తల్లి చనిపోయిందని కన్నీళ్లు పెట్టుకున్నారు. చిన్న పాప తొమ్మిదవ తరగతి పెద్ద పాప పదవ తరగతి చదువుతున్నారు మగ పిల్లవాడు ప్రకాష్ పదవ తరగతిలో ఉన్నతమైన మార్కులు సంపాదించి లిపులివెందుల త్రిబుల్ ఐటీలో ఉచిత సీటు సంపాదించి చదువుతున్న విషయాన్ని తెలుసుకుని అవసరమైతే ఆ కుటుంబానికి బిడ్డల చదువుకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. అలాగే వివరాలు తెలుసుకుంటున్న సందర్భంలో గ్రామాల్లో బెల్ట్ షాపులు, అలాగే గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించడం వల్లే మంగమ్మ హత్యకు గురైందని ప్రాథమికంగా విస్తురపోయే నిజాలు బయటపడ్డాయి. ఆగ్రహించిన తాసిల్దార్ శివయ్య అన్నిటి మీద రిపోర్టు తెప్పించుకొని కఠిన చర్యలు తీసుకుంటానని అలాగే ఆ గ్రామంలో అందరి అధికారులతో కలసి సమావేశాన్ని ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ ఇప్పిస్తానని తెలిపారు పూర్తి వివరాలు సీఎం రిలీఫ్ ఫండ్ కు జిల్లా కలెక్టర్ కి నివేదిక అందిస్తానని తెలిపారు. దళిత నేతలు దేవరాజు బాలచంద్రబాబు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థికంగా ఆదుకుంటూ, ముగ్గురు బిడ్డలను NTR ట్రస్టు ద్వారా చదివించాలని అలాగే ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లి జరిగేంత వరకు కేర్ టేకరింగ్ బాధ్యతలు CDPO కల్పన, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకి వివరించడంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ తాను స్వయంగా ఆ గ్రామాన్ని బిడ్డలను పరామర్శిస్తానని ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివయ్య , విలేజ్ రెవిన్యూ ఆఫీసర్, CDPO శిఅధికారిని, మహిళా పోలీస్ , వారి కుటుంబ సభ్యులు దళిత నేతలు దేవరాజు, బాల చంద్రబాబు పాల్గొన్నారు.